# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 30 ఏప్రిల్ 2025

DIGITAL EDITION










# భారీ ప్రైజ్‌మనీని ప్రకటించిన బీహార్ ప్రభుత్వం..

ప్రజా గొంతుక డెస్క్ రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుత ప్రదర్శనతో దేశవ్యాప్తంగా సంచలనం రేపాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓ రాత్రిలోనే హీరోగా మారిన సూర్యవంశీ, ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయస్కుడిగా (14 సంవత్సరాలు 32 రోజులు) శతకం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నాడు.వైభవ్ సూర్యవంశీ విజయాన్ని గుర్తించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, అతనికి రూ. 10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ, వైభవ్‌ను అభినందించారు. 'ఐపీఎల్ చరిత్రలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచిన బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీకి అభినందనలు. అతని కృషి, ప్రతిభ భారత క్రికెట్‌కు కొత్త కీర్తి తెచ్చిపెడుతాయని ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు. అలాగే, గత సంవత్సరం అతనితో మరియు అతని తండ్రితో కలిసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ముఖ్యమంత్రి, ఫోన్ ద్వారా కూడా వ్యక్తిగతంగా అభినందించానని తెలిపారు.





# కలుసుకోనున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

ప్రజా గొంతుక డెస్క్ ఓ వివాహ వేడుకలో సీఎంలు ఇద్దరు కలుసుకోబోతున్నట్టు తెలుస్తోంది. రేపు ( ఏప్రిల్ 30వ తేదీన ) తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహం జరగనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. వధూవరులను ఆశీర్వదించి తిరిగి హైదరాబాద్ రానున్నారు. గత వారం హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని.. తన కుమారుడు పెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.మరోవైపు ఈ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో అటు రాజకీయాల పరంగా.. ఇటు పర్సనల్ గా కూడా వీరి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది.




# జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు

ప్రజా గొంతుక డెస్క్ 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను పరిశీలించి, మేధావులతో చర్చించి భూభారతి చట్టం తయారు చేశాము. భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే అధికారులు మీ ఇంటికి వచ్చి విచారణ చేస్తారు. పైలెట్ ప్రాజెక్ట్ గా నాలుగు మండలాలను సెలెక్ట్ చేశాము. జూన్2 లోపు ఆ మండలాల్లో భూ సమస్యలు పూర్తిగా క్లియర్ చేస్తాం. జూన్ 2నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు చేస్తాం. అధికారులే మీ ఇంటికి వచ్చి దరఖాస్తులు తీసుకొని సమస్యలు తీరుస్తారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.గత ప్రభుత్వంలో పేదల భూములను దొబ్బిన నాయకులకు దుఃఖం వస్తుందని ఫైర్ అయ్యారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే కేసీఆర్ కు దుఖం వస్తుందన్నారు దుఃఖం వస్తుందని కపట ప్రేమ చూపిస్తూ కేసీఆర్ మొన్న యాక్షన్ చేశారని ఫైర్ అయ్యారు. తన ఉద్యోగం పోయినందుకు కేసీఆర్ కు దుఃఖం వస్తుందా..? కాంగ్రెస్ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేసీఆర్ కు దుఃఖం వస్తుందా.? కేసీఆర్ కు ఎందుకు దుఃఖం వస్తుందని ప్రశ్నించారు. రెండు సార్లు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినందుకే కేసీఆర్ కు దుఃఖం వస్తుందేమోనన్నారు. ఎందుకు దుఃఖం వస్తుందో కేసీఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.




# స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్..

ప్రజా గొంతుక డెస్క్ వివాదాల్లో చిక్కుకున్న తెలంగాణ సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్మాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. ఇప్పటికే ఆమె ట్వీట్లు పలు వివాదాలకు దారి తీశాయి. కంచ గచ్చిబౌలి భూవివాదంలో ఆమె ఏఐ ఫోటో రిట్వీట్ చేసిందని పోలీసులు నోటీసులు ఇచ్చారు.మంగళవారం ఆమె పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా చివరిరోజు.. దీంతో ఆమె ఎక్స్‌లో ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన" అని ట్వీట్ చేసింది. దీని అర్థం.. నువ్వు కర్మ చేయడానికి మాత్రమేగానీ, ఆ కర్మఫలానికి అధికారివి కాదు ప్రతిఫలాపేక్షతో కర్మలను చేయకు బీ అలాగని కర్మలు చేయడం మానకు. మిస్ వరల్డ్ పోటీలకు ఈసారి హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే. ఇన్ని రోజులుగా స్మితా సబర్వాల్ ఈ బాధ్యతను భుజాలపై వేసుకున్నారు. తీరా పోటీలకు మరో వారం రోజులు మాత్రమే ఉందనగా ఆమెను ఆ శాఖ నుంచి తప్పించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే ఆమె ఈ ట్విట్ చేసినట్లు తెలుస్తోంది. ఫలితాన్ని ఆశించి ఏ పని చేవద్దు. విధి నిర్వహణలో ఏ స్వలాభం కోసం ఆమె పని చేయలేదని స్మిత సబర్వాల్ చెప్పకనే చెప్పారు.



# మే 7 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె



ప్రజా గొంతుక డెస్క్ మే 7వ తేదీ నుంచి ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మె జరగనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మీ ఆరవ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ పరిరక్షణ అలాగే విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ... ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతుంది.

# నేడే తెలంగాణ టెన్త్ ఫలితాలు




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ పదోతరగతి ఫలితాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేయనుంది. మార్కుల మెమో ముద్రణపై క్లారిటీ రావడంతో నేడు ఫలితాలు విడుదలకు లైన్ క్లియర్ అయింది.దీంతో ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పదోతరగతి మార్కుల మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్ను సైతం ముద్రించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# అలంపూర్ మున్సిపల్ పరిధికి సంబంధించిన బార్ ను...

-ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డీప్ పద్ధతిన ఎంపికైన కొత్త అభ్యర్థికి కేటాయించడం జరిగిందని, కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బార్ కేటాయింపు కొరకు వచ్చిన నాలుగు దరఖాస్తులను అభ్యర్థుల సమక్షంలో డిప్ పద్ధతిలో ఎంపిక చేపట్టడం జరిగింది. బార్ కు నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా నిబంధనల ప్రకారం అభ్యర్థి ఎంపిక చేయడం జరిగినది అన్నారు. లబ్ధిదారుడు వచ్చే మూడు మాసాలలో లైసెన్స్ రసము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని

-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ అధికారులను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదన పు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను, ఓపీఎంఎస్ యాప్ లో ఆన్లైన్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదుచేయాలనిఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.2320/- తొ పాటు రూ.500 బోనస్ మొత్తం కలిపి రూ.2,820/-ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్ను రూపొందించాలనిఅన్నారు.కొనుగోలుకేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్,గన్ని బ్యాగులు, టార్పాలిన్లు,త్రాగు నీరు అందుబాటులోఉంచాలనిఅన్నారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,మండలవ్యవసాయాధికారి రాజ్ శేఖర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కిరణ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్ )



మల్దకల్ గ్రామానికి 63 ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యం నిర్దేశించగా అట్టి అర్హులను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి గారు పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తిరుమలయ్య, జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాంపోగు తిమ్మారాజ్, బోయ పరుశరాముడు, బిల్ కలెక్టర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలలో కోత విధించవద్దు.

ప్రజా గొంతుక న్యూస్/జోగులాంబ గద్వాల్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే వేతనాలలో కోత విధించవద్దని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక %ఐజూ% కార్యాలయంలో సూపరిండెంట్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తున్నదని తెలిపారు కానీ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే వేతనాలలో మాత్రం ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలోని కొంతమంది ప్రధానోపాధ్యాయులు కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం 3 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేస్తే 24000 గాను 14000, 36000 గాను 18000,60000 గాను 20000 మాత్రమే ఇచ్చి కొంత మంది ప్రధానోపాధ్యాయులు చేతులు దులుపుకున్నారని అన్నారు పారిశుద్ధ్య కార్మికులు వేతనాల కోతలపై ప్రశ్నిస్తే పాఠశాల అవసరాలకు వాడమని,ప్రభుత్వం ఇచ్చింది ఇంతే మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదనీ,మీ దిక్కున చోట చెప్పుకోండి, మిమ్మల్ని తీసేసే అధికారం మాకుంది అంటూ కొంతమంది ప్రధానోపాధ్యాయులు బెదిరిస్తున్నారని అన్నారు కొంతమంది ప్రధానోపాధ్యాయులు మరో అడుగు ముందుకు వేసి పని చేసే చోట ఇద్దరు, ముగ్గురు కార్మికులను విద్యా సంవత్సరం మధ్యలో అదనంగా నియమించుకుని వారి మధ్య తగువులు సృష్టిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఇచ్చే అతి తక్కువ వేతనాలలో సైతం కోతలు విధిస్తే,కార్మికులు వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు ప్రస్తుతం 6 నెలల పెండింగ్ వేతనాలు విడుదల అయ్యాయని వీటినైన కోతలు లేకుండా సక్రమంగా కార్మికులకు అందించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు అదనపు పని భారాలను మోపడమే కాకుండా వేతనాలలో కోత విధించిన ప్రదానోపాధ్యాయులపై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రఘు కార్మికులు రేణుక, సంతోషమ్మ,సువార్త, రాధ, మల్లమ్మ, హాజురంభి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవ వేడుకకు ఆహ్వానం

శుభలేఖలను అందజేసిన పెద్దపులినాగారం గ్రామస్తులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ఆధ్వర్యంలో.... మాజీ ఉపసర్పంచ్, లతీఫ్ ఖాన్ తన కుమారుడి పెళ్లికి రావాలని.. మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని కోరారు అలాగే ఆయిల రమేష్ గౌడ్, తన కుమారుడి కళ్యాణ మహోత్సవ వేడుకకు రావాలని కోరారు... ఈ యొక్క కార్యక్రమంలో పిఎస్ సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, నందు పల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చాన్ పాషా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అమీర్పేట రాములు, ఆయిల రమేష్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను రి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్

మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తున్నారు కేఎల్ఆర్
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రాష్ట్రానికే ఐకానిక్ సిటీగా మారనున్న ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.300 ఫీట్ల రోడ్ సహా కంపెనీలు వచ్చే ప్రాంతాలను గుర్తించారు. మహేశ్వరం మహానగరం మారే క్రమంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, కంపెనీలు స్థాపించే ప్రాంతాల్లో దగ్గర ఉన్న గ్రామాలకు ఎంతో మేలు జరగనుందని చెప్పారు. ఇప్పటికే భూముల విలువలు భారీగా పెరిగాయని... భవిష్యత్ లో కోకాపేటను మించనున్న అనువైనం ప్రాంతంగా కందుకూరు, మహేశ్వరం మారనుందని కేఎల్ఆర్ అన్నారు.ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రపంచ స్థాయి సంస్థలను రప్పిస్తున్నారని కిచ్చెన్న గుర్తు చేశారు.ఐటీశాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తూ... అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు.ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ పనులు శరవేగంగా నడుస్తున్నాయని కేఎల్ఆర్ గుర్తు చేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పెద్ద రోడ్లు, మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు.




# బోడుప్పల్ లోని గౌతమ్ నగర్ ఆధ్వర్యంలో పహాల్గం మృతులకుఘనమైన నివాళి

మేడిపల్లి మండలం 29 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

న్యూస్ టుడే బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లో మృతి చెందిన భారతీయులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా అంబేద్కర్ పేస్ 2 నుండి గౌతమ్ నగర్ అంబేద్కర్ పేస్3 వరకు పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు యువజన నాయకులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని భారతీయులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని భారతీయుల పట్ల ఇలాంటి సంఘటన జరగకుండా ఉగ్రవాదులపై కఠిన చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీనివాస్ గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్య ప్రధాన కార్యదర్శి ముత్యాలు ముఖ్య సలహాదారు ఎండిగాపూర్ గౌరవ అధ్యక్షులు దుర్గయ్య ఉపాధ్యక్షులు ఉపేందర్ జాయింట్ సెక్రటరీ బిక్షపతి కోశాధికారి వి వెంకటేష్ కార్యదర్శి రవికుమార్ అమిద్ అబ్దుల్ కలాం మల్లయ్య కాలనీ మహిళలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# మహిళ చనిపోతూ ఆరుగురికి ప్రాణదానం..

ప్రజా గొంతుక న్యూస్/జోగులాంబ గద్వాల్



ఉండవెల్లి మండలం..బొంకూర్ గ్రామానికి చెందిన నర్స బాయ్ అనే మహిళ..ప్రమాదవశాత్తు క్రిందపడి చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ గురైన మహిళ..అవయవ దానానికి ఒప్పుకున్న కుటుంబ సభ్యులు..అవయవ దానం చేసిన మహిళకు ఘనంగా వీడ్కోలు పలికిన కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది..నర్సా బాయ్ అంత్యక్రియలకు భారీగా వైకుంఠ వాహనానికి పూలమాలలతో అలంకరించిఅంతిమయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన గ్రామస్తులు...

# బోయలగూడెం గ్రామంలో నీటి అవస్థలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని బోయ లగూడెం గ్రామం లో గత మూడు రోజులుగా నీటి నల్లాలు రావడం లేదు అలాగే గ్రామ ప్రజలం చాలా ఇబ్బందులు పడుతున్నాం అని అంటున్నారు. ఈ వేసవి సమయంలో సుదూర ప్రాంతాలకు పొలాల దగ్గర కు వెళ్లి నీరు తెచ్చుకోవాలన్న చాలా కష్టం అన్నారు. వెంటనే ఈ సమస్య స్పందించి మా గ్రామానికి భగీరథ వాటర్ వచ్చేటట్టు చూడాలని సంబంధించిన అధికారులను గ్రామ ప్రజలు కోరారు.

# జడ్జి ప్రియాంకకు భద్రాచల తలంబ్రాలు అందజేసిన రామరాజు

ప్రజా గొంతుక గజ్వేల్



భద్రాచల రామయ్య కళ్యాణ ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక కు ముత్యాల తలంబ్రాలు, సీతారాముల శేష వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.....ఆ భద్రాచల రామయ్యనే ఈ తలంబ్రాల రూపకంగా మా ఇంటికి భద్రాచల రామయ్య వచ్చారని సంతోషిస్తున్నానన్నారు. తలంబ్రాలు అందిరి అందించాలనే రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అని అన్నారు.




# కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనంటే అక్రమ అరెస్టుల?

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 29 :

మెదక్ జిల్లా. శివంపేట మండల అంగన్వాడి టీచర్స్, ఆయాల,మినీ అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా ?అరెస్టుల పై ఉన్న దృష్టి సమస్యలపై ఎందుకు లేదు. అంగన్వాడి టీచర్ల ,ఆయాల, మినీ నుండి మెయిన్ అయిన 4 వేల మంది అంగన్వాడి మినీ టీచర్లకు పెంచిన వేత్తనాలను 11 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,ఆగన్వాడీ టీచర్స్ కి ఆయాలకు వేతనాలు పెంచాలని, వేసవి సెలవులు ఇవ్వాలని,పెండింగులో ఉన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని,మినీ టీచర్స్ కి హేల్పర్స్ వెంటనే నియమించాలని హైదరాబాద్ వెళ్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఉదయం 5 గంటల నుండి ఇంటికి వెళ్లి డోర్లు కొట్టి అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం చాలా దారుణం అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఇలా అరెస్టులు చేయడం వల్లనే కెసిఆర్ ఇంట్లో కూర్చున్నాడని ఆయనకు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు జిల్లావ్యాప్తంగా అక్రమంగా అరెస్టయినా మెయిన్ టీచర్స్ ని,ఆయా లను, మినీ అంగన్వాడి టీచర్లను విడుదల చెయ్యాలి అన్ని డిమాండ్ చేశారు.వెంటనే,మెయిన్,ఆయా ల, మినీ అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హేమలత,విజయలక్ష్మి, ఫాహీం మ్యూనిస,జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లి నరసింహ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన గాజులపల్లి నరసింహ.. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో.. ఉంటూ సేవలందిస్తూ... అలాగే గ్రామంలో మాజీ వార్డు సభ్యులుగా... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ చైర్మన్ గా, ప్రజలలో ఎంతో ఆదరణ పొందినటువంటి వ్యక్తిగా గుర్తింపు పొందినటువంటి గాజులపల్లి నరసింహ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు గ్రామ ప్రజలందరికీ తరపున తెలియజేస్తూ.. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.. ఆయురారోగ్యాల ఆ యొక్క భగవంతుడు మీ కుటుంబానికి అందించాలని గ్రామస్తులు అందరి తరపున కోరుకుంటున్నాం

# రేపు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంప్రూవ్ మెంట్ రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ మరియు

## 2025 అడ్వాన్స్‌సప్లమెంటరీ ఫీజు కట్టడానికి చివరి రోజు



జోగులాంబ గద్వాల జిల్లా లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియజేయడమేమనగా... ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన ప్రథమ ద్వితీయ సంవత్సరము విద్యార్థులు తమకు వచ్చిన మార్కులను ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా రీకౌంటింగ్ ...రీవాల్యుయేషన్ కు మరియు ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు కట్టడానికి చివరి తేదీ 30-04-2025 అనగా బుధవారం రోజు చివరి తేదీ కావున ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి రేపు ఫీజు కట్టుకోవడానికి చివరి తేదీ గనుక అందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని వారి కళాశాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫీజు కట్టుకోవచ్చని రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ మీసేవ ద్వారా కూడా కట్టుకోవచ్చని ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి శ్రీ యం.హృదయ రాజు పత్రికాముఖంగా తెలిపినారు.



# ఇందిరమ్మ ఇళ్లకు త్వరగా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహ నిర్మాణం చేపట్టాలి..

మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి2007.2009.2014. మధిర టు ఆత్కూరు 163 సర్వే నెంబలో గల అసలైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారికి ఈ ప్రభుత్వంలో అయినా ఇందిరమ్మా గృహ నిర్మాణం చేపట్టాలని మేకలరాజా డిమాండ్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాల విషయంలో అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని, అలాగే అప్పటినుండి ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్ల కోసమే ఎదురుచూస్తూ ఉన్న వారికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కి అధికారులకు తెలియజేయడం జరిగింది.

# జాగ్రత్తలు పాటిద్దాం... వడదెబ్బ నుండి రక్షించుకుందాం

ఎండ ఎక్కువ ఉన్న రోజులలో... గొడుగు తప్పనిసరి వాడండి
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల, నియోజకవర్గం ప్రజలకు మన తెలంగాణలో ముఖ్యముగా రాబోవు రోజులలో మే మాసములో ఎండల తీవ్రతలు ఎక్కువగా ఉంటాయ అందుకే ఎండ తీవ్రత ప్రభావాలను తగ్గించేందుకు తగు జాగ్రత్తలు తీసుకుందాం.మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పలు సూచనలుఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలి.దూదితో నేయబడిన తెలుపు/లేత రంగు పలుచటి వస్త్రాలను ధరించాలి.: బహిరంగ ప్రదేశాలలో నెత్తికి టోపి లేదా రుమాలు పెట్టుకోవాలి.ఉప్పు కలిపిన మజ్జిగ/గ్లూకోజ్ కలిపిన నీరు/ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము తీసుకోవాలి.వడదెబ్బలకు గురైన వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలి.చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలి. సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.ఎండలో ఎక్కువ సేపు ప్రయాణించినా, పని చేసినా, మనిషి మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రం దెబ్బతినడం వల్ల వడదెబ్బ బారిన పడతాము.వడదెబ్బ లక్షణాలు తలనొప్పి, తలతిరగడం, తీవ్ర జ్వరం, చర్మం పొడిబారడం, వాంతులు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి, నాలుక ఎండిపోవడం, శరీరంలోని లవణాలు, కోల్పోవడం, నాడి వేగంగా కొట్టుకోవడం మూత్ర విసర్జనలో మంట మొదలుగనవి...ఎండవేడిలో ఎక్కువ సేపు పనిచేయకూడదు మధ్యలో చల్లని ప్రదేశాలో సేద తీరుతూ పని చేసుకోవాలి.తగిన జాగ్రత్తలేని, నిల్వ చేయబడిన ఆహార పదార్థాలు భుజించరాదు..అదేవిధముగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులును ఆదేశించడం జరిగినది. పై జాగ్రత్తలు పాటిద్దాం వడదెబ్బ నుండి రక్షించుకుందాం...మీ పి. సబితాఇంద్రారెడ్డి.. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

జెల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి 16వ వార్డ్ లోఎన్నో నెలల నుండి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ పనులను పట్టించుకోని మున్సిపల్ అధికారులు ప్రజలు అశ్వాస్తతో బాధ పడుతున్న ఎవరికీ సంబంధం లేనట్టుగా వ్యవహారిస్తున్నారు. దీని వల్ల ఎవరైనా అశ్వస్థత గురైతే పూర్తి భాద్యత మునిసిపల్ సిబ్బంది మరియు స్థానిక ఎంఎల్లే గారిది అవుతుంది అని మన్నవించుకుంటున్నాం... ఈ యొక్క కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సి నవీన్ గౌడ్ 17వ వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు యొక్క సమస్యను తొందరలో పరిష్కరించాలని కోరారు

# ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు..

భువనగిరి ఏప్రిల్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి




తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం ,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు తంగల్లపల్లి రవికుమార్ బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్ , బీసుకుంట్ల సత్యనారాయణ,సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు , మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## తను మన్ ధన్ అర్పిద్దాం పాకిస్తాన్ పనిబడదాం - మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

కశ్మీర్ లోని పహల్గాం వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడి అమాయకుల ప్రాణాలు తీసుకొన్న%శీ%దుకు నిరసనగా అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో కాగడాల ప్రదర్శన నివహించడం జరిగింది. పాకిస్తాన్ తీరును నిరసిస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఓం చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు నిండా రంగులతో పాకిస్తాన్ జెండాను ఏర్పాటుచేసి అందరూ చెప్పుముట్టి తొక్కుకుంటూ నడిచారు. చివరికి ఆ జెండాలో మంటలు పెట్టారు. ఈ సందర్భంగా అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాకిస్తాన్ తో యుద్ధం జరిగితే ప్రభుత్వానికి ,ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి సంపూర్ణంగా మద్దతుగా నిలబడతామని.. అవసరమైతే జవానులకి రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరూ పాకిస్తాన్ ,ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మాట్లాడారు. అమయకులని పొట్టన పెట్టుకున్న తీరును నిరసించారు. కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజుపుత్ర సునీతబాయి ,గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ , అంజనీమాత సేవాసమితి ప్రధాన కార్యదర్శి శకుంతల కోశాధికారి హేమలత ,ఉపాధ్యక్షులు కృష్ణవేణి , అక్కల వరలక్ష్మి ,అవంచ శేఖర్ , ఆనంద్, విశ్వహిందూ పరిషత్ నాయకులు దామోదర్ శెట్టి , వెంకటేశ్వర శర్మ ,మంత్రాల వేణు , బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , బల్లి జగదీష్ గౌడ్ , హిందూ వాహిని ప్రముఖ్ మల్లేష్ ,అంతటి శ్రీనివాసులు ,వెంకటేష్, మురళి , తెలుగు శేఖర్ , పోల ప్రతాప్ ,శేఖర్ , బీసం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన చొరవతోనే లింగంపేట మండలం భూభారతిచట్టం పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక:

కామారెడ్డి ప్రజాగొంతుక. /ఎల్లారెడ్డి/లింగంపేట.. కరుణాకర్.





ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం శెట్పల్లి గ్రామం నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహనా సదస్సు (పైలట్ ప్రాజెక్ట్) కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు ఎంపీ సురేష్ శెట్కార్ గారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతు: లింగంపేట మండల ప్రాంతం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గ ఎంపిక చేసినందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున %మీకూ% మదన్ మోహన్ ధన్యవాదాలు తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా నియోజకవర్గ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. భూభారతి చట్టం తేవడంతో రైతుల భూమి సమస్యలు తొలిగిపోతాయి అని ధీమా వ్యక్తం చేసారు. లింగంపేట మండలం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిన విషయం తనకు తెల్వగానే చాల సంతోషం అనిపించింది అని ఎమ్మెల్యే అన్నారు. ఎల్లారెడ్డి చరిత్రలో రెవెన్యూ మంత్రి రావడం ఇదే మొదటిసారి అని తెలిపారు. అతి తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, రైతుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, కలెక్టర్లు మరియు రైతులతో సమగ్ర చర్చలు జరిపిన తర్వాత ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రజల నుండి స్వీకరించిన సలహాలను కూడా ఈ చట్టంలో పరిగణనలోకి తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం అమలుకు ముందుగా, నాలుగు ప్రాంతాల్లో నాలుగు మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంచుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన చొరవతోనే లింగంపేట మండలం పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుల ద్వారా భూ సమస్యలను పరిశీలించి, రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రంలో జిల్లా కలెక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, శెట్పల్లి %ఙ% చుట్టూ పక్కన ఉన్న గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు చుట్టం

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్
కామారెడ్డి/బీబీపేట్, ప్రజాగొంతుక ప్రతినిధి



ఏప్రిల్ 29,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకే చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామాతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు.భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూధార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు.ఏదైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుబాటయున్నారు.ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు



## సిసి రోడ్డు నిర్మాణ పనుల కు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 17,వ వార్డు బచ్చన్ స్కూల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు సి.సి రోడ్డు నిర్మాణం పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగినది,ఈ కార్యక్రమములో ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షాదీఖాన చైర్మన్ ఎండి కరీం పబ్బు శ్రీకాంత్ గౌడ్,చింతల సాయిలు, పస్తం గంగా రాములు, ఎండి ఏజాస్, చిలువేరు మంగయ్య, వీరమల్ల సత్తయ్య, వడ్డేగోని నరసింహ,గంటల బుచ్చి రెడ్డి, పస్తం నరసింహ, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు

వేసవి క్రీడా శిక్షణ శిబిరం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఏప్రిల్ :29

మే 1వ తారీకు నుండి జూన్ 10వ తారీఖు వరకు నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు బాస్కెట్బాల్ నెట్ బాల్ అథ్లెటిక్స్ లలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఉపయోగించు కోగలరు ఇట్టి క్రీడకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రాగలరు సమయం ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9160494743.



## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరువు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కే సహజ పుట్టినరోజు సందర్భంగా వారి భర్త కే జగదీష్ వారి కుమార్తె భారతి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిస్సి హాజీ భోజనం అందజేసిన జగదీష్ కె మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సహజ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు
మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



## బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ కళాశాల విద్యార్థినిల దుర్మరణం.



ప్రజా గొంతుక ప్రతినిధి/జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలో బిఎస్సి నర్సింగ్ కాలేజీ చేస్తున్న విద్యార్థుల పైకిబొలెరో వాహనం దూసుకెళ్లడం తోఇద్దరువిద్యార్థినిలుదుర్మరణంచెందగా,మరోవిద్యార్థికితీవ్రగాయాలయ్యాయి.స్థానికులకథన ంమేరకుకాలేజీముగించుకొనిగద్వాల,ఎర్రవల్లిరహదారిపై,జిల్లాకేంద్రంలోనిమహేంద్ర షోరూం ఎదుట నిల్చున్న విద్యార్థులపై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరోవాహనంఢీకొట్టడంతో మృతి చెందారు. అక్కడేపోనిపూరిబండిని ఢీకొట్టడంతో అక్కడ నిలుచున్న ఓ బాలుడు పై గ్యాస్సిలిండర్ఆయిల్ పడడంతో,తీవ్రంగాగాయపడ్డాడు.పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

# గెలుపే లక్ష్యగా పనిచేయాలి

కులకచర్ల మండల బీజేపీ సర్వసభ్య సమావేశం. బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ కులకచర్ల, ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించినారు.భారతీయ జనతా పార్టీ పూర్తి కమిటీ మండల ఎన్నికల ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ చందర్ సమక్షంలో వేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాటంపల్లి అంజలయ్య,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి,దిశా కమిటీ మెంబర్ జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,మండల మాజీ అధ్యక్షులు సూర్యకాంత్,చంద్రలింగం తదితరులు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోని బూత్ కమిటీ నుండి జిల్లా నాయకుల వరకు సమిష్టిగా పనిచేసినప్పుడు గెలుపు మన పక్షాన ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసపూరిత వాగ్దానాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు.తర్వాత నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ హనుమంతు,పోమాల నరేష్, పెరుమాళ్ళ వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కొండ ఆంజనేయులు,వెన్న చెడు రాజు,జుట్టు వెంకటరెడ్డి,బుజ్జారం రామచంద్రయ్య,కార్యదర్శిలుగామంచమెని రామకృష్ణ,సుంకు మల్లేశం,శాగంటి నర్సింలు,ఇ. విజయలక్ష్మి,కోశాధికారిగా కాటన్ పల్లి ప్రవీణ్,సభ్యులుగా చంద్రకళ రాంపూర్,గండి శ్రీను,కోడిగె మల్లేష్, పతాంజలి రమేష్,బోయ వెంకటయ్య,శివుని చంద్రమౌళి, కాట్రావత్ లక్ష్మి,రాజేందర్ రాథోడ్, పుట్టపాటి అంజలయ్య,గాదె రజిత, వీ.నందిని,కొండ లక్ష్మి, జయశ్రీ, కాట్రావత్ మంజుల,పెరమళ్ళ రేఖ, ప్రియాంక,పర్వతపురం కృష్ణయ్య, రామకృష్ణ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాశం నరసింహారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,మోనా చారి,బోయిని భీమయ్య,సందని బుచ్చన్న,నీరటి కర్ణయ్య,కాట్రావత్ మహేష్ నాయక్,చలివేంద్రం మహేష్, బెందూరి ఆంజనేయులు,ధర్మే నాయక్,ప్రభాకర్,గాదె మల్లేష్, పోశయ్య,బిజ్జారం రాములు, హనుమంతు,గోపాల్,సాలేటి సాయన్న,బాయికాడి వెంకటేష్, ఆంజనేయులు,దండు ఆంజనేయులు ఉన్నారు.



# తోమాలపల్లి లో హనుమాన్ టెంపుల్ దగ్గర పనిచేస్తున్న కమిటీ నెంబర్స్

ప్రజా గొంతుక పెబ్బేరు :

పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర పనిచేస్తున్న కమిటీ నెంబర్స్ కొత్తగా హనుమాన్ టెంపుల్ కట్టడానికి ఊరు ప్రజలు చందాలు వేసుకొని హనుమాన్ టెంపుల్ పనులు ప్రారంభించారు..

# మేడే పిలుపు కార్మికుల ఐక్యతే మార్గం

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు ఉద్యమం కొనసాగించాలి: అన్నెపు ప్రభు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (మన సాక్షి గొంతుక):



మే డే ని విజయవంతంగా జరుపుకోవాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలని, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు ఉద్యమం కొనసాగించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు పిలుపునిచ్చారు.అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ం"కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో సవరణలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల నిర్లక్ష్యం వంటి చర్యలతో దేశ కార్మిక వర్గాన్ని నిస్సహాయ స్థితిలోకి నెట్టి వేస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అనేక పరిశ్రమల్లో శాశ్వత ఉద్యోగులను తొలగించి, చట్టాలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ మరియు డేలీ వేజెస్ పద్ధతుల్లో కార్మికులను నియమిస్తూ బానిసల మాదిరిగా పని చేయిస్తున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రాథమిక హక్కులు లేకుండా కనీస భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు."ఇప్పటికే అనేక పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు తీవ్రమైన సమస్యలతో సతమతమవుతున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం. బీజేపీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించబడి, కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి," అని విమర్శించారు.ఈ నేపథ్యంలో, ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, తమ హక్కుల కోసం పోరాటాన్ని ముదుర్చాలని ఆయన పిలుపునిచ్చారు. "సంఘాలు వేరు, జెండాలు వేరు అయినా, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది. మాయ మాటలకు మోసపోకుండా, చైతన్యవంతులుగా మారాలి. న్యాయం జరిగేది ఎర్రజెండా పల్లకిలోనే," అని స్పష్టం చేశారు."ఈ మే డే కార్యక్రమాలను విజయవంతం చేయాలి. ప్రతి కార్మికుడు చురుకుగా పాల్గొని ఐక్యతను చాటాలి," అని అన్నెపు ప్రభు కోరారు.

# సింగరేణి కాంట్రాక్ట్‌కార్మికులవేతనాలుపెంచాలనిధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన జేఏసీ జిఎం పర్సనల్ కవిత కి వినతి పత్రం సమర్పణ సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని విభాగాలలో ఉన్న 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కాల్ ఇండియా వేతనాలు ఇతర హక్కుల సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సింగరేణి కాంక్రీట్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం జిఎం పర్సనల్ కవిత నాయుడు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ ధర్నాకు ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి వహించగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు, హెచ్ఎంఎస్ నాయకులు గోడ రమేష్, టిఎన్టియుసి,నాయకులు కోటయ్య తదితరులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారికి చట్టమైన చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు 2013 నుండి అమలు చేయాల్సి ఉండగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఇంతవరకు పెంచి అమలు చేయడం లేదని కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని వారు అన్నారు కమిటి వేతనాలు అమలు చేస్తామని ఆనాడు ప్రజల బాలు పలికి ఈనాడుకు అధికారంలోకి వచ్చిన వారు కూడా ఆ వేతనాలు అమలు చేయడం లేదని వారు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా వేలకోట్ల రూపాయల లాభాలు ఉన్నామని చెబుతున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కనీసం వేతనాలు పెంచే పరిస్థితి లేదని పెరిగిన ధరలకు అనుకూలంగా వారి వేతనాలు పెరగపోవడంతో తీవ్ర దుర్భర జీవితాలను గడుపుతున్నారని వారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జాతీయ పండుగ మాస్టర్లు అమలు చేయాలి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలి స్టాఫ్ నర్స్ బాయిలు మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలి ఉచిత వైద్య సౌకర్యం విద్య సౌకర్యం ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ఇవ్వాలని ఎలక్ట్రికల్స్ కాంట్రాక్ట్ కార్మికుల గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు అలీముద్దీన్ రామకృష్ణ కరుణ నాగలక్ష్మి రాధా నిర్మల సంధ్య కృష్ణా నరసింహ భగవాన్ ప్రభాకర్ పోశం, ఆంజనేయులు అసిఫ్ వలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సీసిఎస్ పోలీసు అధికారులు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంట పాత్రలు పంపిణీ


ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చౌటుప్పల్ శాఖ మంగళవారం రోజున పిపి గార్డెన్ నందు చౌటుప్పల రెడ్ క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ ఢిల్లీ శంకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ యొక్క సమావేశంలో ఆశా కార్యకర్త సోదరీమణులకు డిష్ బాక్సులు (వంట పాత్రలు) చౌటుప్పల్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు చౌటుప్పల ఎమ్మార్వో హరికృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథులుగా ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ కాటమరాజు హాజరై ఆశా కార్యకర్తలు రెడ్ క్రాస్ సొసైటీ గురించి విషయకరించినైనది. అందులో భాగంగా చౌటుప్పల మండల కేంద్రంలో రెడ్ క్రాస్ నెంబర్ గా సేవ చేయటం గర్వకారణంగా ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీలోని ఆశా కార్యకర్తలకు 20 మందికి వంట పాత్రలు అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మెంబర్ మంచి కంటి రమేష్ వైస్ చైర్మన్ దాసోజు ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి కోశాధికారి తొరుపునూరి మల్లేష్ మెంబర్లు సుక్క సుదర్శన్ తిరందాస్ మహేష్ తిరందాస్ వెంకన్న కైరంకొండ వెంకట నరసయ్య స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ ప్రతాపరెడ్డి సుభాష్ మరియు ఆశా కార్యకర్తలు పద్మశ్రీ కవిత విద్యాలక్ష్మి మాధవి శ్యామల అరుణ లావణ్య మంగ శ్రీలత మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువు హేమ ను ఆశీర్వదించిన షేక్ సైదా వల్లపు దాసు కృష్ణ

ప్రజా గొంతుకన్యూస్ హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని 19వ వార్డ్ శ్రీనగర్ కాలనీకి చెందిన రాయిరాల సుందరం కుమార్తె ప్రధానం వివాహ ఫంక్షన్ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ షైక్ సైదా మరియు గౌడ సొసైటీ ప్రెసిడెంట్ 19 వార్డ్ కాంటెస్టర్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ లు పాల్గొని నూతన వధువు రాయిరాల హేమ కు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో రాయిరాల చౌరి రాయిరాల నారయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పహాల్గంలో జరిగిన దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్డు నందు అన్ని పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కచ్చితంగా శిక్షించాలని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# ప్రజా గొంతుక గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి( ఉప్పరగొని లింగస్వామి ) మునుగోడు



భారతీయ జనతా పార్టీ మండల ఆధ్వర్యంలో నామపురం గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది . కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియపరచడం జరిగింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు నచ్చిన వాళ్లకు పెట్టి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని. రాజకీయాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాం. అలాగే అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించాలని కోరుకుంటూ ప్రభుత్వం. అధికారులు నిర్లక్ష్యంతో దళారులు ప్రజల వద్ద నుండి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం వల్ల నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించాలని ప్రజలు వాపోతున్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇండ్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వం వాటా ఎక్కువ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప. ఆధ్వర్యంలో జరగగా జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ. జిల్లా కౌన్సిల్ నెంబర్ రాపోలు గోపీనాథ్. మండల ఉపాధ్యక్షుడు జంపాల సుధాకర్. కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీను. వర్కాల నరసింహ. భారత నాగరాజు. ఈడం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ నాచారం డివిజన్ కన్వీనర్ గా మొహమ్మద్ సిద్ధిక్

నియామక పత్రాన్ని అందజేసిన సలహాదారు రాధాకృష్ణ
నాచారం డివిజన్ 29 ఏప్రిల్ 2025 ప్రజాగొంతుక ప్రతినిధి



నాచారం డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ సిద్ధిక్ ను నాచారం డివిజన్ ముస్లిం లో మైనారిటీ జాక్ కన్వీనర్ గా నియమిస్తూ జాక్ సలహాదారు రాధాకృష్ణ నియామక పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈరోజు ఉదయం 10 గంటలకు బి ఎస్ ఎ కార్యాలయంలో నాచారం డివిజన్లో ని ముస్లిం మైనారిటీ జాక్ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ముస్లిం మైనారిటీ కన్వీనర్ గా మొహమ్మద్ సిద్ధిక్ ఎన్నుకున్నారు. మహమ్మద్ సిద్ధి క్ మాట్లాడుతూ ముస్లిం సమస్యలు ఆయన వవార్డు ఆఫీస్, స్కూల్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు అలాగే కాలనీలో ఉన్న ముస్లింలందరిని కలుపుకొని వారి సమస్యల కోసం కూడా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దళిత జాక్ కన్వీనర్ శ్రీరామ్. బీసీ జాక్ కన్వీనర్టి.రాజబాబు, డ్రైవర్ జాక్ కన్వీనర్ డి శ్రీనివాస్. ఎమ్మార్పీఎస్ జాక్ కన్వీనర్ అంజి, సింగం అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవకుడు చల్లా ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు


ప్రజాగొంతుక న్యూస్ ఏప్రిల్ 29, కుషాయిగూడ.



మేడ్చల్ జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, కుషాయిగూడకు చెందిన చల్లా ప్రభాకర్ తన బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్)లో స్వయంసేవకుడిగా అంకితభావంతో పనిచేశారు. శ్రీ సరస్వతి శిశుమందిరంలో చదువుతున్న రోజుల్లోనే ఆయనలో హిందూ భావాలు దృఢంగా నాటుకున్నాయి. ఆ తరువాత అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విద్యార్థి నాయకుడిగా, భజరంగ్ దళ్‌లో నాయకుడిగా, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం)లో యువ నాయకుడిగా ఆయన క్రియాశీలకంగా పనిచేశారు.హిందుత్వ భావజాలంతో, కాషాయ జెండాను తన ప్రాణంగా భావించి, అణచివేతకు గురవుతున్న హిందూ ధర్మం కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారు. హిందూ సమాజం యొక్క రక్షణే తన పరమావధిగా ముందుకు సాగుతున్నారు. హిందూ సమాజంలో చైతన్యం నింపేందుకు శ్రీరామ నవమి శోభాయాత్రలు, హనుమాన్ జయంతి ర్యాలీలు, గణేష్ ఉత్సవాలు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఎంతో మంది హిందూ యువకులను హిందుత్వం వైపు నడిపించడంలో ఆయన ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన ఒక నిబద్ధత కలిగిన హిందుత్వ వాదిగా, గోవులను రక్షించే గో సేవకుడిగా, మతమార్పిడులను అడ్డుకునే ధర్మ రక్షకుడిగా గుర్తింపు పొందారు. అంతేకాకుండా, అనేక మంది బీజేపీ కార్యకర్తలను తయారు చేసిన సమర్థుడైన యువ నాయకుడిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారు. అనేక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు నిరంతరం సహాయం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై నిక్కచ్చిగా పోరాడుతున్న ప్రజా నాయకుడిగా, చర్లపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా ఆయన ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందిస్తున్నారు. ఆయన నిండు నూరేళ్లు ప్రజలకు ఇలాగే సేవ చేస్తూ వర్ధిల్లాలని కోరుకుంటూ, కుషాయిగూడ, చర్లపల్లి ప్రజలతో పాటు ఆయన ఆత్మీయ స్నేహితుల బృందం హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

# అంతర్జాతీయ సహకార సం"రం 2025 అవగాహన ర్యాలీ

సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య కులకచర్ల,ప్రజా గొంతుక న్యూస్:




వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ని పురస్కరించుకొని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అధ్యక్షతన,సీఈవో బక్క రెడ్డి,అలాగే పాలకవర్గం సభ్యులు అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు,కార్యదర్శి గోపాల్,మాజీ ఎంపీపీ అంజలయ్య గౌడ్,జిల్లా నాయకులు రవీందర్ నాయక్,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,మొగులయ్య,వెంకట్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ్ హెూటల్లో రాష్ట్ర జానపద కళాకారుల సమావేశం

ముఖ్యఅతిథిగా,సంకాపురం.రాముడు.ప్రజా గొంతుక ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా.



తెలంగాణరాష్ట్రరాజధానిహైదరాబాద్,హిమాయత్ నగర్ లోఅక్షయ హెూటల్లోరాష్ట్రఅధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్ ప్రధానకార్యదర్శిసుంచులింగన్న ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణరాష్ట్ర జానపదకళాకారులసంఘంసమావేశంజరిగిందిరాష్ట్ర కమిటీతోపాటుగా (33)జిల్లాలఅధ్యక్ష,కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.ఈకార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాజానపదకళాకారుల సంఘం అధ్యక్షుడు కే ప్రసాద్ ఆచారి,ప్రధాన కార్యదర్శి కే తిమ్మప్ప ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమానికికళాపోషకులు,కళాభిమాని,సహృదయులుజోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల మాజీ సింగల్ విండోఅధ్యక్షులు,ప్రస్తుత సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు ముఖ్యఅతిథిగాపాల్గొనడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంకాపురం రాముడు మాట్లాడుతూ జానపద కళాకారులు వారి వృత్తితో ప్రజలను చైతన్యపరుస్తూ,మూఢనమ్మకాలనుపారద్రోలాలనిఆయనపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంకాపురం రాముడురాష్ట్రకమిటీకార్యనిర్వాహన కార్యక్రమాలకై రాష్ట్రకమిటీకి,సహృదయంతో రూ20,000 వేల రూపాయల నగదును తన,చేతులమీదుగావిరాళంగా అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ వారి కళాభిమానానికి రాష్ట్ర కమిటీ వారు(33)జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హృదయపూర్వకధన్యవాదాలుతెలియ చేశారు

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు అవకతవకలు

మా పేదలకు ఇక ఎప్పుడు న్యాయం జరిగేది.. ఇందిరమ్మ ఇండ్లను అమ్ముకుంటున్న కాంగ్రెస్ నాయకులు..
నిజమైన నిరుపేదలకు ఇల్లు రాకపోతే స్థానిక ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్తాం.. సిరిసేడు గ్రామ మహిళలు..
ప్రజా గొంతుక న్యూస్ // ఏప్రిల్ // 29 // జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్





హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో, మహిళలు రోడ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయంటూ, రోడ్డుపై కి వచ్చి ధర్నా చేయడం జరిగింది అని తెలిపారు. కొందరు మహిళలు వాటర్ ట్యాంక్ ఎక్కి మరి నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, కాంగ్రెస్ నాయకులు కొందరు పైసలకు అమ్ముకుంటున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు. నిజమైన లబ్ధిదారులకు కాకుండా, డబ్బులు తీసుకుని, ఇండ్లు ఉన్నవారికి కేటాయించారని ఈ సందర్భంగా అన్నారు. ఇల్లు లేని మాకు ఇందిరమ్మ పథకాల కింద మాకు ఇల్లు వస్తాయనుకుంటే, ఇల్లు రాకుండా కొంతమంది నాయకులు అడ్డుపడుతున్నారని వివరించారు. ఇలాగే జరిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకులను ఒక్కరిని కూడా ఊర్లోకి రానివ్వమని, హెచ్చరించారు. స్థానిక ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్తామని, నిజమైన నిరుపేదలే కాంగ్రెస్ కి ఓటు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అని, మండిపడ్డారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుంది అని, ఇది దృష్టిలో పెట్టుకొని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ మాకు తగు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఒక వికలాంగుడి ఆవేదన

మేము ఇందిరమ్మ ఇళ్లకు అర్హులం కాదా.. మమ్మల్ని చూస్తే ఈ కాంగ్రెస్ నాయకులకు జాలి లేదా..
జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన.
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్







పేద ప్రజలకు మరియు వికలాంగులకు మొండి చేసి చూపుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని, దానికి ప్రభుత్వ అధికారులు మద్దతు తెలపడం సిగ్గుచేటని, ఒక వికలాంగుడు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడం జమ్మికుంట ప్రజల నీ విస్మయానికి గురిచేస్తుంది. ఆ వికలాంగుడు ఆవేదన మాటల్లో చెబుతూ.. ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట తప్పింది అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ బాజీ జమ్మికుంటలో మొత్తం కాంగ్రెస్ లీడర్స్ కి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, భూస్వాములకే కేటాయించారని, నాలాంటి వికలాంగుడి కి ఇందిరమ్మ పథకం మేము అనర్హులమా అని అన్నారు. ఒక ఆసరా పిచ్చెను తప్ప గవర్నమెంట్ పథకాలు ఏ ఒక్కటి కూడా మాకు రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 887 సర్వే నెంబర్లో, టిఆర్ఎస్ ప్రభుత్వం మా వికలాంగులకు ఫ్లాట్లు కేటాయిస్తామని, చెప్పిన తర్వాత, అవి కూడా అప్పటి ప్రభుత్వం టిఆర్ఎస్ పెద్ద లీడర్లు ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. అప్పుడేమో టిఆర్ఎస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేసింది అని ఇప్పుడేమో కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా మోసం చేస్తున్నదని బాధతో వ్యక్తం చేశారు. మా వికలాంగుల కోసం ఒక్క నాయకుడు కూడా స్పందించక పోవడం చాలా బాధాకరం అని దుఃఖం తో మాట్లాడారు. మాకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేశి, మా కోసం మేమే న్యాయం కోసం పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు

## క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము 108 తమల పాకులచే ఆకుపూజ,గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమములను మంగళవారం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు.కోలా కృష్ణ ప్రసాద్ పెనుబెల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గురవయ్య. పవన్ కుమార్, ప్రదీప్, సురేష్, చంద్రయ్య, మరియు అనసూర్యమ్మ, లక్ష్మీ, పద్మ, కవితా, మరియుఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు... అండగా ఉంటాను షాహబుద్దీన్ ఖాన్

క్రీడాకారులకు డ్రెస్ స్పాన్సర్ గా...షాహబుద్దీన్ ఖాన్ఛాలెంజర్స్ టీం విన్నర్ గా నిలిచారు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... షాహబుద్దిన్ ఖాన్ ఆధ్వర్యంలో.... క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది దీనికిగాను డ్రెస్ స్పాన్సర్ చేయడం అలాగే ఎవరికైతే స్పాన్సర్ చేశారో అదే టీం చాలెంజర్స్ టీం సత్తా చాటడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... నరేష్ విస్లావత్, ఛాంపియన్, సురేష్, నరేష్, అన్వర్ ఖాన్, విగ్నేష్ టేకుమల్ల, తిరుపతి, రజిని, నరేష్, ఖాజా, కిషోర్ సందీప్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఐటీసీ ఆధ్వర్యంలో జమాయిల్ రైతుల అవగాహన కార్యక్రమం

ఐటీసీలో జమాయిల్ ధరలు పెంచాలి ఈర్ల రామ్మోహన్ డిమాండ్
ప్రజా గొంతుక ఏప్రిల్ 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలో గల రైతు వేదిక నందు ఐటీసీ వారి ఆధ్వర్యంలో జామాయిల్ రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జామయిల్ ధర పెంచాలని ఐటీసీ అధికారులకు విజ్ఞప్తి చేసిన ఈర్ల రామ్మోహన్ రావు.బయట ప్రైవేట్ యార్డుల కంటే ఐటిసి రేటు తక్కువగా ఉన్నందున రేటు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా రైతులకు సబ్సిడీపై ఇస్తున్న మొక్కలకు నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూడాలని,రైతులకు సబ్సిడీ నేరుగా రైతు అకౌంట్లో జమ చేయాలి,జమాయిల్ రైతులను ప్రవేట్ యార్డ్ యజమానులు,దళారులు మోసం చేస్తున్నారని.రైతుల నుండి జమాయిల్ కర్రను నేరుగా ఐటీసీ అధికారులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటిసి అధికారులు జమాయిల్ రైతులు పాల్గొనడం జరిగింది.




## బొలెరో వాహనం బీభత్సం ఇద్దరు నర్సింగ్ కాలేజీ విద్యార్థుల మృతి...

పలువురు విద్యార్థులకు గాయాలు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో మక్తల్ కు చెందిన మహేశ్వరి (20),వనపర్తికి చెందిన మనీషా శ్రీ(21) అనే ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరికొందరి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి వివరాల్లోకి వెళ్తే గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు లోని రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర బస్సుకోసం ఎదురు చూస్తున్న గద్వాల నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలపైకి అక్స్మాత్తుగా ఒక బొలెరా వాహనం వేగంగా దూసుకు వచ్చి విద్యార్థులను ఢీ కొడుతూ వేగంగా కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది ఆ సమయంలో ఇద్దరు విద్యార్థినులను ఈడ్చుకొని కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి ఆగిపోయింది ఈ దుర్ఘటనలో ఇద్దరు చనిపోగా మరికొందరికిగాయాలయ్యాయి వెంటనే స్పందించిన పోలీసు అధికారు లు వారిని హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెలే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్ ఎస్పీ శ్రీనివాస రావు లు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాదానికి కల కారణాలను తెలుసుకున్నారు వైద్యులకు సూచిస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ప్రమాదానికి కల కారణం అధిక స్పీడ్ అదేవిధంగా మంగళవారం జములమ్మ ద్యావరా ఉండటంతో రోడ్డు ఎక్కువ రద్దీగా ఉండటం కూడా మరో కారణం అంటున్నారు ప్రత్యక్ష సాక్షులు.

## మృతిచెందిన విద్యార్థుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, మృతి చెందిన విద్యార్థుల భౌతిక కాయాలను సందర్శించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు,బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు దుర్మరణం చెందడం చాలా బాధాకరమని బాసు శ్యామల అన్నారు...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):



నేడు సాయంత్రం గద్వాల పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ రోడ్డు సమీపంలో నిల్చున్న విద్యార్థులపై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెంది,మరి కొందరివిద్యార్థులకుగాయాలయ్యాయి ఈ విషయం తెలుసుకొని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి,మృతి చెందిన నర్సింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న మక్తల్ కు చెందిన మహేశ్వరీ(20), వనపర్తికి చెందిన మనీషాశ్రీ (21) భౌతిక కాయాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఇతర నర్సింగ్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి,వారికి మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

## తేదీ :-30-04-2025 బుధవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో " శాంతి ర్యాలీ "

ప్రజా గొంతుక న్యూస్ గంగారం తేదీ :-30-04-2025 బుధవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో " శాంతి ర్యాలీ "




ఆపరేషన్ కగార్ ను తక్షణ మే రద్దు చేయాలి.. మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి.. తుడుం దెబ్బ డిమాండ్ అక్కడ నిర్వహిస్తున్న కగార్ సైనిక చర్య మూలం గా నిరాయుదులైన ఆదివాసీలు,మహిళలు,చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అక్కడ ప్రజలు సాధారణ జీవితం గడపలేక భయానక జీవితమును గడుపుతున్నారు. తాగు నీరు ను సేకరించుకోలేని దీన స్థితిలో ప్రజలు వారికి వారే చనిపోయే స్థితి కి చేరుకున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవన పరిస్థితి నీ అర్థం చేసుకునే విధంగా ప్రభుత్వాల తీరు లేదు, దేశ సరిహద్దు లలో యుద్ధం జరుగుతున్న ప్రాంతాల లోని అక్కడి ప్రజలకు తాగు నీరు, ఆహారము వైద్య సదుపాయాలను కల్పిస్తున్నారు. కానీ ఇక్కడ ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల కనీస ధర్మం కూడా పాటించకుండా ఆహారము, నీళ్లకు వైద్య సదుపాయాలను దూరం చేసి తమంత తామే చనిపోయే విధం గా ప్రభుత్వాలు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ సైనిక చర్య ను నిలిపి వేసి,ఆదివాసి ప్రాంతం లో అభివృద్ధి నీ స్థాపించుటకు తక్షణం మావోయిస్టు పార్టీ తో చర్చలు జరపడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని తుడుం దెబ్బ సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము. తుడుం దెబ్బ అనుబంధ సంఘాలతో 30/4/2025 బుధ వారం రోజున ములుగు పట్టణ కేంద్రం లో "శాంతి ర్యాలీ" నిర్వహించి కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వడం జరుగుతుంది. ఆదివాసుల పై అమానవీయ మైన మానవ హననాన్ని నిలిపి వేసి, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని కోరుతూజరగబోయే శాంతి ర్యాలీకి మహబూబాబాద్ జిల్లా నుండి 1000 లదిగా యువత, బుద్ధి జీవులు, మహిళలు, ప్రజా సంఘాలు, అన్ని కుల సంఘాలు, హక్కుల సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని శాంతి ర్యాలీ నీ విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా కమిటీ నుండి పిలుపునిస్తున్నాం. సువర్ణపాక వెంకటరత్నం తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు

## నర్కుడలో ఉచిత మెగా వైద్య శిబిరం - లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ప్రారంభం

ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం శేఖర్ యాదవ్
శంషాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):





రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో నేడు (బుధవారం) ఉదయం ప్రారంభమైన ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఒక వరం లాంటిదని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ శిబిరాన్ని శంషాబాద్ కేంద్రంగా సేవలందిస్తున్న లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గద్దం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, "డాక్టర్ రామ్ రాజ్ గారి నేతృత్వంలో గత కొంతకాలంగా శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందు వరుసలో ఉండే లిమ్స్ హాస్పిటల్ ప్రయత్నాలు ప్రశంసనీయమైనవి. నేటి శిబిరాన్ని నర్కుడ గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి," అని పిలుపునిచ్చారు.వైద్య సేవల వివరాలు:ఈ మెగా వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొంటున్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ చెకప్‌లు, జనరల్ హెల్త్ టెస్టులు, స్కానింగ్ పరీక్షలు నిర్వహించబోతున్నారు. అవసరమైన మందులు కూడా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.లక్ష్యం %-% పల్లె ప్రజలకు నాణ్యమైన వైద్యం:లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, "ఆర్థికంగా వెనుకబడిన గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యం. అందుకే ఇటువంటి ఉచిత శిబిరాల ద్వారా వారికి ప్రాథమికంగా అవసరమైన టెస్టులు, మందులు, ఆరోగ్య సలహాలు అందిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడం మా ప్రధాన లక్ష్యం," అని వివరించారు.ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకోవాలని లిమ్స్ హాస్పిటల్ తరఫున ప్రత్యేకంగా కోరారు.



# 94, 95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిన్న గోల్కొండ గ్రామంలో... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
షాహాబుద్దిన్ ఖాన్ ఆత్మీయ మిత్రులందరికీ నేడు ఒకే చోట
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన షాహబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది 1994, నుండి 1995 వరకు పదవ తరగతి బ్యాచ్ చిన్న గోల్కొండ గ్రామంలో చదువుకోవడం జరిగింది ఈ క్రమంలో ఈరోజు తన స్నేహితులందరూ ఒకే చోట కలవడం ఆనందకరమని తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో.... సిహెచ్ నవీన్, దేవేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, బ్రహ్మానందం, మల్లేష్, రామానుజనేయులు, శ్రీ రాజు, రఘురాం రెడ్డి, దశరథ, విజయ్ కుమార్, బాబయ్య, హరిచందర్, బుజ్జాట, ఏం స్వప్న, టి సప్న, శారద, అండాలు, విజయ, సంతోష, హేమలత, సరిత, జోష్ణ, సహేద బేగం, మంజుల, జయమ్మ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సత్యం, బాలకృష్ణయ్య ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ ప్రజా గొంతుక,చౌడాపూర్

:భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై రైతులందరూ అవగాహన కలిగి వుండాలి అని వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యనాయక్ అన్నారు.మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర భూ భారతిలో పొందుపర్చిన అంశాలపై మండల రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించింది,ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.ప్రతి రైతు ఈ చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రైతులకు భూమి ఎంతో ముఖ్యమని,ఎలాంటి భూ సమస్యలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు విలుందన్నారు.భూభారతి చట్టంలో అటవీ,రెవెన్యూ,సరిహద్దు సమస్యలను జెయింట్ సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని అన్నారు.భూ రికార్డులలో తప్పులు ఉంటే వాటిని సరి చేసేందుకు అవకాశం ఉంది.భూ భారతి లో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకం అని వివరించారు.తహసిల్దార్ జారీచేసిన ఉత్తర్వులపై రైతులకు న్యాయం జరగకపోతే ఆర్డీవో అధికారి సబ్ కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని,అక్కడ న్యాయం జరుగకపోతే కలెక్టడ్ దగ్గర న్యాయం పొందవచ్చును అని అన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ...భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు.భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రబులు,ఎంపీడీవో సోమలింగం,పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఎఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,చాకల్ పల్లి శేకర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఎరుకలి యాదయ్య,గోపాల్,మణికంఠ,శరత్,రమేష్,కృష్ణయ్య,అంజి,శ్రీను,వివిధ పార్టీల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థినిలకు తీవ్ర సంతాపం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా గొంతుక




గద్వాలలో బులోరా వాహనం ఢీకొని మరణించిన విద్యార్థులకు తీవ్ర సంతాపం ప్రకటిస్తున్నాం. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల మనోవేదన ఎవరు తీర్చలేనిదనీ ఆ కుటుంబాలు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ ఆ కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ ప్రభుత్వం ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని కోరుకుంటూ... నాగర్ దొడ్డి వెంకట రాములు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు.

# ఉపాధి హామీల్లో అవినీతి అక్రమాలు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 29:



15 వ విడత సామాజిక తానిఖీ ప్రజా దర్బార్లో వెలుగు చూసిన అవినీతి రికవరీ రూ. 2,90,093 లక్షలుపెనాల్టీ రూ. 32 వేలు ఏపీఓ పర్యవేక్షణ లోపం అవినీతిలో కురుక్కుపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఈనెల 30న మండల కేంద్రమైన శివ్వంపేట లో మండల స్థాయి ప్రజా దర్బార్ నిర్వహిస్తామని మండల అభివృద్ధి అధికారి పేరుతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో చాటింపు, అలాగే మీడియాలో ప్రకటనలు ఇచ్చారు. కానీ అందులో జరిగిన అవినీతిని కప్పిపుచ్చేందుకు మండల ఉపాధి హామీ అధికారుల బృందం, క్షేత్ర సిబ్బంది అంతా ఒకటై 15వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ ను ఎవరికి తెలియకుండా నిర్వహించాలని, గ్రామాల్లో కనీస సమాచారం ఇవ్వకుండా, ఈనెల 30న ఉన్న ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఒకరోజు ముందుకు జరిపి మంగళవారం మండల ప్రజా దర్బార్ నిర్వహించడంలో ఉన్న ఉద్దేశం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల ఉపాధి హామీ పథకంపై ప్రజా దర్బార్ జరుగుతుంటే, స్థానిక గ్రామపంచాయతీ వద్ద కూలీలు, గ్రామస్తులు లేకుండానే, కొద్దిపాటి లీడర్లతోనే గ్రామసభ జరిపించి మామ అనిపించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఉపాధి అధికారులకు, మెట్లకు కనీస సౌకర్యాలు కల్పించలేదని చెప్పారు. చిన్నపాటి టెంటు దానికి తోడు కుర్చీలు చాలక అధికారులు విసుగుచెంది మండల పరిషత్ కార్యాలయంలోకి వెళ్లి కూర్చున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిన సిసి రోడ్ల నిర్మాణపై పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్ రావు పర్యవేక్షణ లేకపోవడంతో అందులో కూడా అవినీతి జరిగిందని పలు గ్రామాల వారు ఆరోపించారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశం లో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి మాట్లాడుతూ 1 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు కూలీల వేతనాలు 6 కోట్ల 26 లక్షల 78 వేల 148 రూపాయలుకాగా, మెటీరియల్ రూ. 26,22,589, పంచాయతీరాజ్ పనుల ఖర్చు రూ. 2,32,07,006, ఫారెస్ట్ పనుల ఖర్చు 22, 77,675 రూపాయలు జరిగిందన్నారు. అవినీతి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ల నుంచి 2 లక్షల, 90 వేల, 093 రూపాయలు రికవరికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 32 వేల రూపాయల పెనాల్టీ కూడా విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి రంగాచార్యులు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సంపత్ కుమార్ ఆర్యా, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు జ్యోతి, అరుణ, ఎస్టీఎం అంజాగౌడ్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఏపీవో అనిల్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు. గోమారం పనులపై ప్రజాదర్బార్ లో రచ్చ మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఉద్యానవన, పంచాయతీ రాజ్ లల్లో జరిగిన పనులపై ఉపాధి హామీ కూలీలకు, కూలీ డబ్బులు చెల్లింపులపై 15వ విడత ఉపాధి హామీ సామాజిక తానిఖీ ప్రజావేదికలో రచ్చ రచ్చ అయ్యింది. అసలు మొక్కలే నాటకుండా బిల్లులు లేపారని, గ్రామ ఉపాధి కూలీలు ఆరోపించగా, గోమారం గ్రామ శివారులో కాకుండా సికింద్లపూర్ శివారులో రోడ్డు వెంట మిషనరీ తోని పాదుకలు తీసి కొన్ని మొక్కలు మాత్రమే నాటినట్లు మరికొందరు ప్రజా దర్బార్ లోనే టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లను జిల్లా అధికారుల ముందే నిలదీశారు. ఒక గోమారం గ్రామంలోనే ఉపాధి హామీలో నాలుగు లక్షలకు పైగా అవినీతి జరిగిందని గ్రామ నాయకులు, కూలీలు ఆరోపించారు. ఇదిలా ఉండగా గోమారంలో జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశాలు జారీ చేశామని, అవినీతి జరిగినట్లు రుజువు అయితే సంబంధిత వారిపై శాఖపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి రంగాచార్యులు తెలిపారు.

# ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థినిలకు తీవ్ర సంతాపం

ఈ దుగొన్నపల్లి కురువ కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):



గద్వాలలో బులోరా వాహనం ఢీకొని మరణించిన విద్యార్థులకు తీవ్ర సంతాపం ప్రకటిస్తున్నాం. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల మనోవేదన ఎవరు తీర్చలేనిదనీ ఆ కుటుంబాలు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ ఆ కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ ప్రభుత్వం ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని కోరుకుంటూ... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈ దుగొంపల్లి కృష్ణ.

# బోడుప్పల్ గ్రీన్ సిటీ కాలనీ నూతన అధ్యక్షుడిగా పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి ఏప్రిల్ 29, ప్రజా గొంతుక ప్రతినిధి





ప్రజల మధ్య ఐకమత్యానికి కాలనీలు ఎంతో ఉపయోగపడుతాయి.కుటుంబాల మధ్య స్నేహం,మమతానుబంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీలు ఆహ్లాదకరంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా.. సమస్యలు సత్వారమే పరిష్కారం కావాలన్నా వెల్ఫేర్ అసోషియేషన్స్ ఎంతో అవసరం.ఇందులో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ, డివిజన్ గ్రీన్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.గ్రీన్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడిగా,పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,బోడ మల్లేశం, కోశాధికారి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు,చిన్నం బీరప్ప, చామల బిక్షం రెడ్డి,కార్యనిర్వాక అధ్యక్షులు,ఎడవల్లి భాస్కర్,ఉపాధ్యక్షులు, కాసర్ల రామాంజనేయులు, అప్పిడి వెంకటరెడ్డి, ,సంయుక్త కార్యదర్శులు, దాసు సురేష్ చత్రపతి దినేష్ గౌడ్,రాపోలు ఎల్లేష్,ఇరుముల మల్లారెడ్డి,ఎన్నికయ్యారు.ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని,కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తానని,బోడుప్పల్ లోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా గ్రీన్ సిటీ కాలనీని తీర్చిదిద్దుతా నని అన్నారు.ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా గొంతుక

బుధవారం 30 ఏప్రిల్ 2025



# నూతన మందిర ప్రతిష్ఠ కు.

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహాంని ఆహ్వానిం చిన సంఘం పెద్దలు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ పట్టణంలో నూతన మందిర ప్రతిష్ఠ యం.బి బేతేలు చర్చీ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహాం ని ఆహ్వానించిన యం.బి బేతేలు చర్చీ సంఘం పెద్దలు.... ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు అయిజ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవన్న ,ఎసురత్నం ,చిన్నన్న ,విజయ్ రాజ్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్లో 16,347 పోస్టులతో డీఎస్సీ...

ప్రజా గొంతుక డెస్క్ (ఏప్రిల్ 29):

దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతున్న వేళ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. %ూజ, ూు, దీజ%, దివ్యాంగ అభ్యర్థులు డిగ్రీలో 40% మార్కులతోనే అప్లై చేసుకునేలా ఉత్తర్వులిచ్చింది. బీఈడీకి, టెట్కు డిగ్రీలో 40% మార్కుల అర్హత ఉండగా %ణూజ%కి 45% పెట్టడంపై అభ్యర్థులు అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. జనరల్ అభ్యర్థులకు 50% మార్కులు ఉండాల్సిందే.



# ఏపీలో రూ.6 వేల పింఛన్లలోనూ భారీగా అనర్హులు..

ప్రజా గొంతుక డెస్క్ (ఏప్రిల్ 29):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోరూ.6 వేల చొప్పున దివ్యాంగ పింఛన్లు పొందుతున్న లబ్ధిదార్లలోనూ ప్రభుత్వం భారీగా అనర్హులను గుర్తించింది. ఇంతకుముందు రూ.15 వేల పింఛన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి తొలగించింది. ఇదే కోవలో రూ.6 వేల పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులను తొలగిస్తున్నారు. ప్రస్తుతం ఈ పింఛన్ పొందుతున్న వారు రాష్ట్రంలో 8 లక్షల మంది ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం.. 3 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 65 వేల మంది అనర్హులు ఉన్నారని తేలింది.

# 4,500 కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే మంజూరు చేయాలి

ప్రజా గొంతుక ఏప్రిల్ 29 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ







ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి వినతి పత్రం అందజేయుట సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు , రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి, ధర్నా చేసి రమణ రెడ్డి %=ణూ% దేవరకొండ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినప్పటికీ పేద విద్యార్థుల యొక్క స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ మీద ఎటువంటి శ్రద్ధ లేకుండా నిర్వీర్యం చేసే దిశలో ఉన్నారు స్కాలర్షిప్ లు నాలుగు సంవత్సరాల నుండి ఇవ్వకుండా పోతేబీ సి, ఎస్ సి, ఎస్ టి , మైనారిటీ,విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఏమి కావాలి అని ప్రశ్నించారు.ప్రభుత్వం కలగజేసుకొని విద్యార్థులకు స్కాలర్షిప్లు వెంటనే అందివ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అధికారంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులుప్రజా సంక్షేమం దృష్ట ఆలోచన చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఇబ్బందులకు గురి చేయకూడదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ వస్కుల సుధాకర్,ఎంఆర్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ సహదేవు డు. వరికుప్పల శ్రీను ఆర్మీ, తూటుపల్లి శ్రీను పున్న వెంకటేశ్వర్లు నేత, కానుగుల మోహన్, గోవిందు , రెడ్డి కోటేశ్వర్లు,మాకం చంద్రమౌళి, గూడూరి లక్ష్మణ్ , వద్యా గోపి నాయక్ ,రవి నాయక్ , రామావత్ మోతిలాల్, ప్రైవేట్ కాలేజ్ యజమాన్యాలు ఆంజనేయులు, వెంకటయ్య , కస్నా నాయక్ , గణేష్ , సైదిరెడ్డి , అన్ని ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ సవరణ చట్టం...

నూతన వక్ఫ్ సవరణ చట్టంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుంది
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో మంగళవారం మండల అధ్యక్షుడు అబ్దుల్ నిర్వహించిన కార్యక్రమానికి..జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంటులో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లు అయిందని అన్నారు. వక్ఫ్ చట్టం వల్ల పేదల ముస్లింలకు లాభం కలుగుతుందని అన్నారు. ఈ వక్ఫ్ బిల్లు సవరణతో ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏలు గడిచిన నెరవేరలేదు. ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్ధీకరించడంతో భవిష్యత్తులో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి ఉపయోగప దతాయని దీనివలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు కానీ ఈ ఆస్తుల వల్ల ఏ ఒక్క పేద ముస్లిం లకు న్యాయం జరగలేదు కొందరు ముస్లిం పెద్దల కబంధహస్తాల్లో బంధీ అయిపో యింది, నిరుపేద ముస్లిం లకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్తో కలిసి ధర్నాలు చేస్తున్నారు.వక్ఫ్ పేరుతో అవినీతి జరు గుతుంది అన్న విషయాలన్నీ కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు ప్రారంభిం చడం జరిగింది అన్నారు. 2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులు ఉన్నట్లు తేలింది.కాశ్మీర్ పేహల్గాం ఘటనలను భారతీయులుగా మనమందరం ముక్తకంఠంతో ఖండించాలి ,ఐక్యంగా ఉండాలి, ఉగ్రవాదాన్ని రూపుమాపాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్ర మంలో వక్ఫ్ సవరణ కమిటీ బిజెపి జిల్లా కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సంజీవ రెడ్డి ,బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, నాగరాజు ,నర్సింలు ,లక్ష్మణ్ గౌడ్ ,అచ్యుతారెడ్డి ,ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కోట్ల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన....

-అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా గొంతుక):

అలంపూర్ పట్టణంలో వివిధ వార్డులలో %ఖఖీ×ణజ% నిధుల నుండి ఐదు కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకుఎమ్మెల్యేభూమి పూజచేసిపనులనుప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను నాణ్యతతో నిర్మించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను,కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గులాబీజెండాసత్తాచాటారు... మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి

రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు సబితాఇంద్రరెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గంల నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు. సబితాఇంద్రారెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా ఈ భారీ సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన మహేశ్వరం నియోజకవర్గం పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు. సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులుకు, ప్రజలకు మరొక్కసారి ధన్యవాదాలు



# జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.... పెద్దమ్మ దశదినకర్మ

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ఈనెల 30 ఏప్రిల్ 2025 బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు దశదిన కర్మ నిర్వహించబడును
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్... పెద్దమ్మ అనగా చిక్కిరి పెంటమ్మ... 62 సంవత్సరాలు భర్త చిక్కిరి సర్వయ్య, ఈనెల 22-ఏప్రిల్-2025 మంగళవారం రోజున ఉదయం 3గంటల 45 నిమిషాలకు గొల్లపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల స్వర్గస్తులయ్యారు.... జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.... నేను అంతక్రియల్లో ఉన్నాను కాబట్టి... ఏ ఒక్కరికి సమాచారం.. అందజేయలేకపోయాను. ఈనెల అనగా 30 ఏప్రిల్ 2025 బుధవారం రోజున దశదినకర్మ నిర్వహించబోతున్నట్లు తెలియజేశారు.

ఇట్లు మీ చిక్కిరి శ్రీకాంత్ జర్నలిస్ట్
తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్
సెల్ :- 9177877108

# గిరిజన కొండరెడ్ల గ్రామాలలో పర్యటించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారె

హై లెవెల్ బ్రిడ్జిలు ప్రారంభోత్సవం వినాయకపురం నుంచి రాచన్నగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజా గొంతుక ఏప్రిల్ 29 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



దమ్మపేట మండలంలో పర్యటించిన తెలంగాణ వ్యవసాయ చేనేత మార్కెటింగ్ జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ.గిరిజన గ్రామాలైన పూసుకుంట,కట్కూరు గ్రామాలను సందర్శించి ఇటీవలే నిర్మించిన మూడు బ్రిడ్జిలు ప్రారంభించారు.అదేవిధంగా వినాయకపురం ఆర్ అండ్ బి రహదారి నుంచి రాచన్నగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో భాగంగా పూసుకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటూ గిరిజనులను అన్ని రంగాలలో ముందు ఉంచటానికి ప్రత్యేక చొరవ తీసుకుందని దానికి అనుగుణంగానే శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆశయాలు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల వారి ఆలోచనలకు అనుగుణంగా తాను ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయించి అన్ని విధాల మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,గతంలో ఈ ప్రాంతాన్ని వ్యవసాయరంగ ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఉచితంగా బోర్లు మోటార్లు మంజూరు చేసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించిందని ఐటీడీఏ ద్వారా ఈ గిరిజన గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించబోతున్నామని తెలియజేశారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని గతంలో ఈ గిరిజన గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి స్థానికంగా ఉన్న సమస్యలు గుర్తించి గెలిచిన వెంటనే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలకు అందించటం జరుగుతుందని గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని దానికి అనుగుణంగానే ఈ గ్రామాలకు రహదారులు వంతెనలు వ్యవసాయరంగా అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సారథ్యంలో అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో ముందుండాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంజూరైన టెంట్ హౌస్ డీజే సిస్టం తేనెటీగల పెంపకం యూనిట్లను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి రాహుల్,ఆర్డీవో బి మధు,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,వివిధ శాఖల ముఖ్య అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదం లో విద్యార్థుల అకాలమరణం కలిచివేసింది ...

ఆసుపత్రికి చేరుకున్న జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ,
గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,
ఎస్పీ శ్రీనివాస రావుబీ బాధితులను పరామర్శించి విచారం వ్యక్తం చేశారు,



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు వద్ద మంగళవారం బొలెరో వాహనం విద్యార్థులపై దూసుకెళ్లిన ఈ దుర్ఘటనలో నర్సింగ్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థినులు ు నారాయణపేట జిల్లాకు చెందిన మహేశ్వరి (20), వనపర్తి జిల్లాకు చెందిన మనీషా శ్రీ (20) ు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో ప్రణతి (20) భువనగిరి,చరణ్ భూపాల్ (14) సంగారెడ్డి,నితిన్ గోపాల్ (10), మంగళ్ (32), వెంకటేష్ (45) గద్వాల%-%వారు గాయపడ్డారు.ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తక్షణమే స్పందించి,గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల పార్థీవ దేహాలను సందర్శించి,చికిత్స పొందుతున్న గాయపడిన విద్యార్థులను,ఇతర బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యా అధికారులను ఆదేశించారు.ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారి దామోదర్ రాజనర్సింహ తో ఫోన్ ద్వారా సంప్రదించి పరిస్థితిని వివరించారు.ఈ ఘటనపై కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు,ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి,నిర్లక్ష్యం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# గాయాల పాలైన గీతా కార్మికుడు

వలిగొండ ఏప్రిల్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి..



వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గోడల వెంకటేశం గౌడ్(51) 26/4/25 శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడిపోయి తీవ్రమైన గాయాల పాలయ్యారు తక్షణమే అతనిని సమీపంలో గల రామన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ హాస్పిటల్ తరలించారు .తలకు బలమైన గాయాలు వెన్నుపూసకు దెబ్బతినడంతో అతని పరిస్థితి ఆందోళన కారణంగా ఉందని వైద్యులు తెలిపారు.



# పహల్గాంలో ఉగ్రవాదుల తూటాలకు మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది.

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఉప్పరగోని లింగస్వామి ) మునుగోడు మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలం వేల్మకన్నె గ్రామంలో పహల్గాంలో ఉగ్రవాదుల తూటాలకు మరణించిన భారతీయ హిందూ బంధువుల ఆత్మలకు శాంతి చేకూరాలని గట్టుపల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వెల్మకన్నె గ్రామంలో కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. స్వచ్ఛందంగా విద్యార్థులు గ్రామ ప్రజలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి.

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రజా గొంతుక : శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు మరియు పలు సమస్యలను కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫుర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రవాదంపై అందరం కలిసి పోరాడుదాం

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రజా గొంతుక :

పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పహాల్గం ఉగ్రవాదుల దాడిపై నిరసన, మరణించిన వారికి "నివాళుల " కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, అల్ పార్టీ కార్పొరేటర్లు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, అధికారులు సిబ్బందితో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి జగదీశ్వర్ గౌడ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కార్పొరేటర్లు మాట్లాడుతూ కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని అన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న భారత్ దేశం మొత్తం ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్నికి సహకరిస్తున్న పాకిస్థాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని, ఉగ్రవాదుల చర్యను ఖండించారు.